# నల్లూరులో ప్రజాబాట









# సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట



AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
www.aksharatoday.in





# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..
– మిగతా 2వ పేజీలో..



10-1-2026 NIZAMABAD / KAMAREDDY PAGES - 2




## వారం రోజుల్లో 232 డ్రంకన్ డ్రైవ్ కేసులు: సీపీ

**అక్షరటుడే, నిజామాబాద్ క్రైం:** వారం రోజుల్లో 232 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. కమిషనరేట్ పరిధిలో వారం రోజులుగా విస్తృత తనిఖీలు నిర్వహించామని సీపీ తెలిపారు. ఈ క్రమంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో తనిఖీలు జరిగాయన్నారు. ఇందులో భాగంగా ఈనెల 5 నుంచి 9 వరకు వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వీరికి న్యాయస్థానం రూ.22,40,000 జరిమానా విధించినట్లు తెలిపారు. ఇందులో ఆరుగురికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించారని సీపీ వివరించారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.



రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది. సంక్రాంతి తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో కామారెడ్డి జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. మెజారిటీ మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవడానికి పార్టీలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. గెలిచే అభ్యర్థులను బరిలో దింపడానికి కసరత్తు చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ ఉండనుంది. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచి కాంగ్రెస్ జోష్‌లో ఉండగా.. బీఆర్ఎస్, బీజేపీ సైతం పురపోరులో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాయి. - అక్షరటుడే, కామారెడ్డి

# మున్సిపోల్స్‌కు కసరత్తు

▸ పట్టు కోసం పార్టీల యత్నం ▸ మెజారిటీ ఛైర్మన్ స్థానాలపై కాంగ్రెస్ గురి ▸ సత్తా చాటాలని బీజేపీ ప్లాన్ ▸ గట్టిపోటీ ఇస్తామంటున్న బీఆర్ఎస్

కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉండగా 92 వార్డులలో ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కదనరంగంలోకి దూకనున్నాయి. పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. నాలుగు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. గతంలో మూడు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా ఎగురగా ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తనవైపు తిప్పుకుంది. ఈ సారి ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రణాళిక రచిస్తోంది. ఈ మేరకు క్యాడర్‌ను సమాయత్తం చేస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేస్తున్నారు. అధికారంలో ఉండడంతో అన్ని పనులు చక్కబెడతామని హామీలిస్తున్నారు.

### కామారెడ్డిలో బీజేపీతో పోటీ

కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కామారెడ్డిలో ఇప్పటికే బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సారథ్యం వహిస్తున్నారు. మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. పట్టణంలో బీజేపీ బలంగా ఉందన్న ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో అధికార పార్టీతో పోటీకి బీజేపీ సై అంటూ కాలుదువ్వుతోంది.

### ఎల్లారెడ్డి ప్రతిష్ఠాత్మకం

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల తర్వాత రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నియోజకవర్గంలో బీఆర్ఎస్ సర్పంచులు సైతం భారీగా గెలుపొందారు. నియోజకవర్గంలో సర్పంచ్ అభ్యర్థిపై దాడి, కేసుల నమోదుతో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ అవకాశాన్ని అక్కడి బీఆర్ఎస్ నాయకులు అందిపుచ్చుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా సాగనుందన్న ప్రచారం సాగుతోంది. మాజీ ఎమ్మెల్యే సురేందర్ క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిధుల సేకరణపై దృష్టి పెట్టారు. అత్యధిక నిధులు తీసుకురావడానికి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇక్కడ బీజేపీ మాత్రం సైలెంట్‌గా ఉన్నట్టు ప్రచారం సాగుతోంది.

### అధికార పార్టీ హవా?


బాన్సువాడ మున్సిపాలిటీలో బీజేపీ, బీఆర్ఎస్ అంతంత మాత్రంగానే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ రెండు పార్టీలకు స్థానికంగా నాయకత్వ లోపం ఉందని విమర్శలు వస్తున్నాయి. బాన్సువాడలో పోచారం, ఏనుగు రెండు వర్గాలుగా ఉన్నా అంతిమంగా ఇద్దరు కూడా కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం కోసమే ప్రణాళికలు రచిస్తున్నారు. జుక్కల్ నియోజకవర్గంలో బిచ్కుంద మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడింది. మొదటిసారి ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పట్టుదలతో ఉన్నారు. వెనుకబడిన ప్రాంతం కావడంతో నియోజకవర్గానికి ప్రత్యేక నిధుల కోసం తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటీకి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధికి బాటలు వేస్తానని అక్కడి ఓటర్లకు హామీ ఇస్తున్నారు.

## పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే పోచారం



**అక్షరటుడే, బాన్సువాడ:** పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పట్టణంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజవర్గంలో 341మంది లబ్ధిదారులకు రూ. 1.10 కోట్ల చెక్కులు పంపిణీ చేసినట్లు పోచారం తెలిపారు. బాన్సువాడ మండలానికి 73, బీర్కూరు మండలానికి 41, నస్రుల్లాబాద్ మండలానికి 31, కోటగిరి 23, పోతంగల్ 35, రుద్రూర్ 36, వర్ని 43, చందూరు 19, మోస్రా మండలానికి 34 ఇతర ఆరుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, బీర్కూరు, వర్ని, కోటగిరి మార్కెట్ కమిటీల ఛైర్మన్లు శ్యామల, సురేష్ బాబా, హనుమంతు, నాయకులు ఎజాజ్, నార్ల సురేష్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## రామర్తి చెరువు సుందరీకరణ పనులను వేగంగా చేపట్టాలి



**అక్షరటుడే, ఇందూరు :** నగరంలోని రామర్తి చెరువు సుందరీకరణ పనులను వేగంగా చేపట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ, మ్యాన్ హోల్స్ పనులను నిర్ణీత గడువులోగా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాటర్ వర్క్స్, వాటర్ ట్యాంకుల పనులు, నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన అన్ని నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూచించారు. ప్రతి డివిజన్‌కు రూ.కోటి చొప్పున అభి వృద్ధి, మరమ్మతుల కోసం టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ప్రజా అవసరాలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని, బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయాలన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా.. ప్రజల సంక్షేమమే ఆశయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, ఏఈ శంకర్, ఇన్‌ఛార్జి మున్సిపల్ ఈఈ నగేష్ రెడ్డి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి

**అక్షరటుడే, బాల్కొండ :** నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి.. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి సునీల్ రెడ్డిపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించి జీఎస్టీ అంశం చట్టపరిధిలో విచారణ జరుగుతున్న సందర్భంలో సునీల్ రెడ్డిపై ప్రశాంత్ రెడ్డి చౌకబారు ఆరోపణలు చేశారన్నారు. నిజానిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. బాల్కొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సునీల్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి జరగకుండా అనవసర రాజకీయ ఆరోపణలు చేయకుండా ప్రజల సమస్యలు అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెడితే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ మెండోరా మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యం రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ వేల్పూర్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, బాల్కొండ, ముప్కాల్ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్‌గౌడ్, మగిడి ముత్యం రెడ్డి, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు



**అక్షరటుడే, ఇందూరు :** నిజామాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని కలెక్టర్‌కు తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ జిల్లా ఛైర్మన్ బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, జూనియర్ రెడ్‌క్రాస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ అబ్బాపూర్ రవీందర్, కార్యదర్శి వరుణ్ బాబు, మోపాల్ మండల ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలి: ఎమ్మెల్యే




**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉద్యోగ–ఉపాధ్యాయ పురస్కారాలు–2026 కార్యక్రమం శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రీప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు, యువత కోసం స్కిల్ వర్సిటీ, మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గేమ్స్, జోన్‌స్థాయి టోర్నమెంట్ల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా ఉంచే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, నాయకులు నరాల సుధాకర్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీఈవో అశోక్, మాజీ జెడ్పీ ఛైర్మన్ విఠల్ రావు, నాయకులు అగ్గు భోజన్న, రామచంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు నిజామాబాద్ క్రీడాకారిణి



**అక్షరటుడే, ఇందూరు:** జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారిణి సాయి ప్రసన్న ఎంపికైనట్లు అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. తైక్వాండో సబ్ జూనియర్ 32 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిందని వివరించారు. న్యూఢిల్లీలో ఈనెల 13 నుంచి 15వరకు జరిగే జాతీయస్థాయి టోర్నీలో పాల్గొనుందన్నారు. ఈ మేరకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య క్రీడాకారిణికి అభినందనలు తెలిపారు.

## నగరంలో ఎంఐఎం నాయకుల కీలక భేటీ.. మున్సిపల్ ఎన్నికలపై చర్చ



**అక్షరటుడే, నిజామాబాద్ అర్బన్:** నిజామాబాద్ నగరంలో ఎంఐఎం పార్టీ నాయకులు శనివారం సమావేశం అయ్యారు. ముఖ్య నాయకులు భేటీ అయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల జిల్లా నాయకులు ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో ఆయన మున్సిపల్ ఎన్నికలకు నాయకుల దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాజాగా జిల్లా నాయకులు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారుకు ఎంఐఎం అనుకూలంగానే ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు జరిగిన ఏ ఎన్నికల్లో కూడా ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకున్న సందర్భాలు లేవు. జూబ్లీహిల్స్ తదితర ఉప ఎన్నికల్లో పరోక్షంగా సహకారం అందించిన విషయం తెలిసిందే. కాగా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం ఒంటరిగానే పోటీ చేయనుంది. ప్రస్తుతం ఎంఐఎం చీఫ్ అసద్ మహారాష్ట్రలో జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బిజీగా ఉన్నారు. కాగా.. తిరిగి వచ్చిన తర్వాత పోటీ అంశంపై స్పష్టత రానుంది. కాగా.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒంటరిగానే పోటీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా నిజామాబాద్ కార్పొరేషన్‌లో పార్టీ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన నాయకులు మరోసారి పోటీకి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## విద్యుత్ సమస్య పరిష్కారానికి మిర్దాపల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణం: ఎమ్మెల్యే



**అక్షరటుడే, ఆర్మూర్:** గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆలూర్ మండలం మిర్దాపల్లిలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణంతో గ్రామాల్లో విద్యుత్ సమస్య కనుమరుగవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్ రంగంలో తీసుకుంటున్న చర్యల వల్ల గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. మిర్దాపల్లి సర్పంచ్ యెల్ల సాయిరెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ద్వారా వ్యవసాయ అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలియజేశారు. అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు తాటిపల్లి నగేష్ రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ రాజేశ్వర్ రావు, డీఈ రఘు, డీఈ కన్‌స్ట్రక్షన్స్ వెంకటరమణ, రాజశేఖర్, ఏడీఏ కృష్ణ, ఏఈ శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఆలూర్ మండలం సర్పంచ్‌లు ముక్కెర విజయ్, దశరథ్, చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..



**అక్షరటుడే, కమ్మర్‌పల్లి:** కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఊరుకునేది లేదని ఆ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని.. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అడుగడుగునా బీఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, మాజీ కోఆప్షన్ అజ్మత్ పాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు వేములవాడ జగదీష్, నల్ల సాయికుమార్, ఎడ్ల దీపక్, సంపంగి నాగరాజ్, శివసారం నరేష్, పీర్ల అర్వింద్, నాగపూర్ ఉప సర్పంచ్ శశి, చంద్రకాంత్ రెడ్డి, అబ్దుల్ అజర్, గోవింద్ శేఖర్, ఉట్నూర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..

■ ఉమ్మడి జిల్లా నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం

**అక్షరటుడే, కామారెడ్డి:** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అందుకోసం క్యాడర్‌ను సంసిద్ధం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో శనివారం మాజీ మంత్రి హరీష్ రావు, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలతో మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గట్టి పోటీ ఇచ్చారని, అనేక చోట్ల గెలుపొందారన్నారు. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో పార్టీ కామారెడ్డి, నిజామాబాద్ అధ్యక్షులు ముజీబొద్దీన్, జీవన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, బిగాల గణేష్ గుప్తా, షకీల్, జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట

**అక్షరటుడే, కమ్మర్‌పల్లి:** సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట పడుతుందని భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ పేర్కొన్నారు. బషీరాబాద్ గ్రామంలో శనివారం గ్రామస్థులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామస్థులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షరటుడే, బాన్సువాడ:** బీర్కూరు మండలం వీరాపూర్ దుబ్బకు చెందిన ప్రహ్లాద్ తన ముగ్గురు ఆడపిల్లలను పోషించ లేని స్థితిలో నిత్యం మదనపడుతుండే వాడు. ఈ క్రమంలో తనకు నాలుగో సంతానం కూడా ఆడపిల్ల పుడుతుందేమోననే భయంతో ఈనెల 3న ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో స్పందించిన బీర్కూర్ మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.22వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సాంబయ్య, బాలాజీ, ప్రతాప్ సింగ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..



**అక్షరటుడే, కోటగిరి:** నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని.. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సామాజిక సేవ కార్యకర్త, బీఆర్ఎస్ నాయకుడు ఎంఏ హకీం పేర్కొన్నారు. పోతంగల్ మండలంలోని చేతన్ నగర్ గ్రామానికి చెందిన నాగవ్వ ప్రమాదవశాత్తు ఇటీవల చీరకు నిప్పంటుకొని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె భర్త దీనస్థితిని సర్పంచ్ కాంతాబాయి సునీల్.. ఎంఏ హకీం దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రూ.5వేల ఆర్థికసాయం చేశారు. అనంతరం మండలంలోని హంగర్గ గ్రామానికి చెందిన బందెల్లి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగోలేదని గ్రామ సర్పంచ్ ఉదయభాస్కర్ హకీంకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట షేరు, సాయిలు, నర్సింలు, లక్ష్మణ్, సంజు కుటుంబ సభ్యులు స్థానికులు ఉన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షరటుడే, ఇందూరు:** బీసీ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ఆవిష్కరించారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయన మాట్లాడుతూ.. బీసీలు ఐక్యంగా ఉండి రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, ముఖ్య సలహాదారు ఆంజనేయులు, భూమన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం



**అక్షరటుడే, కమ్మర్‌పల్లి:** ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్‌లో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించారు. హనుమాన్ చాలీసాను తెలుగులో తులసీదాస్ రచించారని..40 పద్యాలు ఉండడంతో దీనికి చాలీసా అని పేరు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మ ప్రసార ప్రముఖ్ ఉట్నూరు రాజశేఖర్, గుండ విఠల్, చిల్క తుకారం, ముఖేష్ గంగం మురళి, ఏలేటి నారాయణ రెడ్డి, శివాజీ, దేవారెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్, మహేష్,, అరుణ్, శ్రీరామ్ అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**అక్షరటుడే, కోటగిరి:** మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు పేర్కొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు (తోతు ట్యాంక్), పాత పోతంగల్ చిన్న చెరువులో శనివారం ప్రభుత్వం ఉచితంగా అందించిన 1,32,120 బొచ్చ, రవాటా, మేరగాల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారుల ఆదాయం పెరిగేవిధంగా, జీవనోపాధి మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీని చేపట్టిందని సర్పంచ్ తెలిపారు. నాణ్యమైన చేపల పంపిణీ ద్వారా మత్స్యకారులు అధిక లాభాలు పొందేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు జానకి, నరేందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు భూమయ్య, ఉపాధ్యక్షుడు గణేశ్, సెక్రెటరీ శివబోయి, మాజీ సర్పంచులు వర్ణిశంకర్ గంట్ల విఠల్, వహీద్, పుల్కాటి సాయిలు, గంధపు రాజు, దత్తు, మన్సూర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతుతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి




**అక్షరటుడే, ఆర్మూర్:** ప్రభుత్వ మద్దతుతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరగా శనివారం వారిని ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వినయ్ రెడ్డి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్దతుతో ఎక్కువ సంఖ్యలో సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నామని అలాగే.. రాబోయే రోజుల్లో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ అభ్యర్థులు విజయం సాధించేవిధంగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సర్పంచ్‌గా గెలిచిన స్వతంత్ర అభ్యర్థి అప్పల గణేష్, ఉప సర్పంచ్ దార్ల సుసేన్, వార్డు సభ్యులు మేతరి లక్ష్మి, కచ్చకాయల లక్ష్మి, ధ్యావతి పుష్ప, కొప్పెల నీతు, ఆమేతరి గంగాధర్, దేవతి అరుణ్ కుమార్, పుష్కార్ గంగ నర్సయ్య, బాస బాలయ్య, రావుట్ల గంగాధర్ తదితరులున్నారు. గోవింద్‌పేట గ్రామానికి చెందిన పలువురు యువకులు సైతం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుల్లెట్ రమేష్, నోముల నవీన్, గోలి దిలీప్, బండమిది అజయ్, నల్ల రాజా రెడ్డి, మేతరి నర్సయ్య, సయ్యద్ పాషా, ఇంతియాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో గొప్పవ్యక్తుల కృషితో సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం



**అక్షరటుడే, ఇందూరు:** ఎందరో గొప్పవ్యక్తుల కృషితో సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగిందని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పల్నాటి కార్తీక్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని కోటగల్లీలో భక్త మార్కండేయ ఆలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి, శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ చరిత్రలో అత్యంత పవిత్రమైన సోమనాథ్ పుణ్యక్షేత్రంపై 1026 జనవరిలో గజిని మహమ్మద్ చేసిన క్రూరమైన దాడికి వెయ్యేళ్లు అయ్యిందని కార్తీక్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పిలుపుమేరకు నిజామాబాద్ నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు ఇప్పకాయల కిషోర్, ప్రధాన కార్యదర్శి దోర్నాల రవి, వాసం జయ, బల్ల లక్ష్మి, పల్నాటి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



## పోచంపాడ్‌లో ఎస్సీల ఆందోళన

**అక్షరటుడే, మెండోరా:** అంబేడ్కర్ చిత్రపటానికి జరిగిన అవమానాన్ని ఖండిస్తూ పోచంపాడ్‌లో ఎస్సీ కులస్థులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం షెడ్యూల్డ్ కులాల ప్రజలు ఆందోళన చేపట్టారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో అంబేడ్కర్ చిత్రపటాన్ని దహనం చేసిన ఆరోపణలపై మాజీ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనిల్‌మిశ్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో రాజు, చందు, సంజు, అమర్, హీరా, బాబా సాహెబ్, ఆకాష్ పాల్గొన్నారు.

## పేకాడుతున్న నలుగురి అరెస్ట్

**అక్షరటుడే, ఆర్మూర్:** మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామంలో కల్లుబట్టీ బయట పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పెర్కిట్ గ్రామానికి చెందిన మేతరి నవీన్, నాగరాజు, హన్వాతే రాములు, కేశపురం నవీన్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.8,500 స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

## పురుగుల మందు తాగి భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

**అక్షరటుడే, ఆర్మూర్:** పురుగుల మందు తాగి భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆర్మూర్ పట్టణ శివారులో శనివారం చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వేల్పూర్ మండలం పడగల్ ఎక్స్ రోడ్‌లోని వడ్డెర కాలనీలో భార్యభర్తలు అలకుంట రవితేజ, శోభ నివాసముంటున్నారు. వీరికి మూడునెలల క్రితం వివాహం జరిగింది. ఆర్మూర్ పట్టణ శివారులోని ఓ వెంచర్‌లో భార్యభర్తలు శనివారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీనిని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. స్పందించిన 108 సిబ్బంది వారిని ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరు చికిత్స పొందుతున్నారు. అయితే వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్‌హెచ్‌వో తెలియజేశారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## కళాకారుల పోరుదీక్ష పోస్టర్ల ఆవిష్కరణ

**అక్షరటుడే, కామారెడ్డి:** కళాకారుల పోరుదీక్ష పోస్టర్లను కామారెడ్డి కళాకారులు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఈనెల 20వ తేదీన దీక్ష జరుగనుందన్నారు. ఉద్యమ కళాకారుల ఉద్యోగ సాధన కోసం ఈ పోరుదీక్ష చేపడుతున్నట్లు కళాకారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ దీక్షకు జిల్లాలోని కళాకారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు సాయిలు, ఉపాధ్యక్షుడు దేవరాజ్, గౌరవ అధ్యక్షుడు రెడ్డి రాజయ్య, కోశాధికారి రాజలింగం యాదవ్, శంకర్ గౌడ్, వడ్ల వెంకన్న, సలహాదారుడు కిషన్, శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీనివాస్, శ్యాం, స్వామి, స్వప్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో రక్తదానం మిన్న

**అక్షరటుడే, బోధన్:** అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని మావందికుర్దు సర్పంచ్ శ్రీరామ్ శ్రీనివాస్ అన్నారు. ఉషోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం రక్తదాన శిబిరారం ఏర్పాటు చేశారు. శిబిరానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ శ్రీరామ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని రక్తదానానికి మించిన దానం లేదన్నారు. 40 మంది విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







## నల్లూరులో 'ప్రజాబాట'

**అక్షరటుడే, ముప్కాల్:** నల్లూర్ గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు విద్యుత్ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బర్కం గంగాధర్, ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజినీర్ కాంతారావు, లైన్ ఇన్‌స్పెక్టర్లు నగేశ్, గంగారాం, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.